

# సూర్య అన్నమయ్య

నేటి దినపత్రిక

www.suryaa.com

సోమవారం | 21 జులై 2025

పేజీలు 8




# దమ్ముంటే తేల్చుకుందాం రండి..

-కోవర్టు కుక్కల భరతం పడతా,,,

## రామున్ని రావణాసురుడు చేయొద్దు,,,

- అమ్ముడుపోయిన చెంచాలు కూడా మాపై విమర్శలా?
- అధినేత ఆదేశాలతో చట్టపరంగా వెళ్తున్నాం,,,
- కేసులు, గొడవలు కొత్త కాదు,,,
- జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ప్రతిపక్షంగా పనిచేశా,,
- నేడు మంత్రిగా ఉన్నా, చట్టాన్ని పక్కన పెడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి,,,
- అభివృద్ధి గురించి మాట్లాడకుండా వ్యక్తిగతంగా మాట్లాడితే అందరి జాతకాలు బయట పెడతా?
- ఎవడిదమ్మేంటో రాయచోటి ప్రజలకు తెలుసు,,,
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆగ్రహం

2లో

# ఇంతకీ ఆ రోడ్డేసిందెవరు?

- కాలేజోళ్లంటున్న బోయినపల్లి సర్పంచ్
- పంచాయతీ రోడ్డంటున్న కాలేజోళ్లు
- టీటీడీ నిధులతో వేసుంటారేమోనన్న అనుమానాలు

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్**

తాళ్లపాక చెరువులో ఫోర్ లేన్ సిమెంట్ రోడ్డులో మరో కోణం వెలుగులోకి వచ్చింది. ఇప్పటివరకూ రోడ్డు తొలగింపు విషయం రచ్చకెక్కితే ఇప్పుడు రోడ్డు వేసిందెవరనే విషయం తెరకెక్కింది. ఈ రోడ్డు తొలగింపునకు తహసీల్దారు నోటీసు ఇచ్చిన నేపథ్యంలో బోయినపల్లి సర్పంచ్, వర్గీయులు ఆమెకు వినతిపత్రం ఇస్తూ ఆ రోడ్డు కాలేజోళ్లు తమ సొంత డబ్బుతో మా కోసం వేసిచ్చారని చెబితే, కాలేజోళ్లు మాత్రం దానిని పంచాయతీ రోడ్డుగా చెబుతున్నారు. ఇక్కడ తేడా కొట్టడంతో ఇంతకీ ఈ రోడ్డు ఎవరు వేశారనే విషయం ప్రశ్నార్థకమైంది. ఈ పరిస్థితుల్లో తాళ్లపాక వాసుల్లో ఒక కొత్త అనుమానం మొదలైంది. తమ ఊరికి టీటీడీ కేటాయించిన డబ్బులతో ఏమైనా ఆ రోడ్డు వేశారా అనే కోణంలో ఆలోచిస్తున్నారు.

**తాళ్లపాక డబుల్ రోడ్డు డబ్బులు ఏమయ్యాయి?**

2007లో అన్నమయ్య 600వ మిగతా 2లో






# కూలీ నెంబర్ 1

- ఉపాధి కూలీలకు శాపం
- ఉన్నతాధికారులకు లాభం
- పనులకు రాని కూలీలకు మస్టర్లు
- నెలనెలా దోచుకుంటున్న ఫీల్డ్ అసిస్టెంట్
- తను ఆడిందే ఆట పాడిందే పాట,,,
- వంత పడుతున్న అధికారులు నాయకులు,,,

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్**

కూలి నెంబర్ వన్ అనే హెడ్డింగ్ చూసి అతని ఏదో కష్టపడి కూలి చేసుకొని పనిచేసే హీరో లాగా అనుకుంటున్నారేమో, అలా ఏం కాదండోయ్ ఉపాధి హామీ కూలీల పేరుచెప్పి దాదాపు 20 ఏళ్ల నుండి బాగా సంపాదించుకుంటూ, పనికి వచ్చిన వారి కంటే పనికిరాని వారికే ఎక్కువ ఆదాయం చూపించిన కూలీల మాటు కోటీశ్వరునిగా చలామణి అవుతున్న కూలీ నెంబర్ వన్ కథ ఇది.కేంద్ర ప్రభుత్వం పేద కూలీల వలసలు అరికట్టేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కొందరు ఫీల్డ్ అసిస్టెంట్ల పాలిట వరంగా మారి కూలీల పాలిట శాపంగా మారింది. అయితే వీరి శాపాలు ఉన్నతాధికారులకు లాభాలుగా మారుతున్నాయి. ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబంలో కూలి పనులకు రానప్పటికీ ప్రతినెల ఉపాధి మిగతా 2లో



## పేటీఎంగాళ్ళకు తగిన గుణపాఠం చెప్తాం

-కష్ట కాలాలలో పదవులు స్వీకరించి పార్టీ కోసం పని చేశాం,,,,

-రాజకీయంగా ఎదుర్కోలేక సోషల్ మీడియాలో దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు,,,

-వ్యక్తిగత దూషణలు తప్ప వైసిపి నాయకులకు ఇంకేం తెలుసు,,,


**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** 5000 విలువచేయని వ్యక్తుల ద్వారా వెయ్యి రూపాయలు ఇచ్చి పోస్టులు పెట్టిస్తున్న రాజకీయ వ్యభిచారులకు తగిన గుణపాఠం చెబుతామని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు హెచ్చరించారు. ఆదివారం రాయచోటిలో జరిగిన విలేకరుల సమావేశంలో మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ రాజకీయంగా ఎదుర్కోలేక, అభివృద్ధి గురించి మాట్లాడలేక, వ్యక్తిగతంగా డబ్బులకు పనిచేసే పేటియంగాళ్లను అడ్డం పెట్టుకొని సోషల్ మీడియాలో రాజకీయ వ్యభిచారం చేస్తున్న దిగజారుడు నాయకులకు అతి త్వరలోనే గుణపాఠం చెబుతామని, టిడిపి నాయకుల వ్యక్తిగత ప్రతిష్టలను భంగం కలిగించేలా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని, తాము టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడే పదవులు చేపట్టి పార్టీ కోసం పనిచేసి గెలుపు కోసం కృషి చేశామని, పదవులు రాలేదనో లేక అవసరం తీరిందనో పార్టీలు మారే వ్యక్తులు కూడా మా గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని, అభివృద్ధి గురించి మాట్లాడాలని కానీ వ్యక్తిగతంగా దూషణలకు ఎదుగుతూ కుటుంబాల గురించి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్న దిగజారుడు రాజకీయాలను ఏ మాత్రం సహించేదే లేదని ఆయన తెలియజేశారు. దమ్మున్న నాయకుడు కాబట్టే రాయచోటిలో రాంప్రసాద్ రెడ్డి గెలిచారని, దాదాపు 20 ఏళ్ల తర్వాత తెలుగుదేశం జెండా ఎగిరింది అంటే అది రాంప్రసాద్ రెడ్డి టిడిపి కార్యకర్తలకు నాయకులకు ఇచ్చిన భరోసా వల్లనేనని, అభివృద్ధి గురించి మాట్లాడితే జవాబు చెప్పగలం కానీ,అనవసరంగా మాట్లాడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. అధికారం వచ్చాక పదవుల కోసం మేము పాకులాడడం లేదనీ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడే పార్టీ కోసం ప్రతి రోజు కష్టపడ్డామని,పార్టీ మమ్మల్ని నమ్మింది కాబట్టే పదవులను కేటాయించారనీ, దమ్ము ధైర్యం ఉంటే వ్యక్తిగత విమర్శలు కాకుండా అభివృద్ధిపై మాట్లాడాలని, అలా కాకుండా వైసిపికి బ్రాండ్‌గా తయారైన వ్యక్తిగత విమర్శలు, దిగజారుడు వ్యాఖ్యలు ఉపయోగిస్తే టిడిపి నాయకులు కార్యకర్తలు కూడా అలాగే వ్యవహరించాల్సి వస్తుందని, ముఖ్యంగా సోషల్ మీడియాలో పెట్రేగిపోతున్న పేటీఎం గాళ్ళకు, వాళ్లని వెనుక ఉండి నడిపిస్తున్న వ్యక్తులకు తగిన గుణపాఠం చెబుతామని ఆయన తెలియజేశారు.

## ఎంపీ మిథున్ రెడ్డి కడిగిన ముత్యంలా బయటికొస్తారు

- సర్పంచ్ ఎన్.గంగులమ్మ,వైసీపీ గ్రామ అధ్యక్షుడు టి.నరసింహులు

**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** ప్రజానాయకుడు,వివాదరహితుడు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్టుని తీవ్రంగా ఖండిస్తున్నామని శివపురం సర్పంచి ఎన్.గంగులమ్మ,వైసీపీ గ్రామ అధ్యక్షుడు టి.నరసింహులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ మిథున్ రెడ్డి చాలా మంచి వ్యక్తి,భవిష్యత్తు రాజకీయాలల్లో అందరికి మంచి చెయ్యాలని తపన పడే వ్యక్తి అన్నారు.అలాంటి వ్యక్తిని అక్రమంగా అరెస్ట్ చెయ్యడం చాలా బాధాకరమన్నారు.రెడ్ బుక్ రాజ్యాంగంలో భాగంగానే ఆయన అక్రమ అరెస్ట్ జరిగిందన్నారు.త్వరలో ఆయన కడిగిన ముత్యంలాగా బయటకు వస్తారని నిరంతరం ప్రజల కోసం పనిచేస్తారని తెలిపారు.ఇలాంటి అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యంలో మంచిది కాదని తెలిపారు.మిథున్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ఇంతకీ ఆ రోడ్డేసిందెవరు?



(మొదటి పేజీ తరువాయి)జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని తాళ్లపాకను స్పిరిచ్యువల్ సిటీ(ఆధ్యాత్మిక నగరం)గా అభివృద్ధి చేసేందుకు అప్పట్లోనే రూ.6 కోట్లకు పైగా మంజూరు చేసింది. అందులో తాళ్లపాక రోడ్డు విస్తరణ, సుందరీకరణ పనులకు రూ.3 కోట్లకు పైగా కేటాయించారు. డబుల్ రోడ్డు పనులు మొదలైనప్పటికీ ఆ తర్వాత అర్ధాంతరంగా ఆగిపోయాయి. సరైన కారణంగానీ, ఆ నిధులు ఏమయ్యాయి అని గానీ ఊరోళ్లకు తెలియదు. ఇప్పుడు చెరువులో రోడ్డు ఎవరు వేశారనే దానిపై భిన్న వాదనలు వస్తున్న నేపథ్యంలో తాళ్లపాక రోడ్డు నిధులను చెరువులో రోడ్డుకు మళ్లించి ఉంటారేమోనని అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ పరిస్థితుల్లో రోడ్డు తొలగించడంతో పాటు రోడ్డు ఎవరు వేశారు, ఎంత ఖర్చయింది, డబ్బులెలా వచ్చాయి అనేది కూడా తేల్చాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

## కూలీ నెంబర్ 1

(మొదటి పేజీ తరువాయి)డబ్బులు వారి అకౌంట్ కు చేరుతున్నాయి. పనికి వెళ్లని కొంతమంది ఉపాధి కూలీల పేర్లను ప్రతిరోజు మాస్టర్లు వేసి నెల నెల వేలాది రూపాయలు దండుకుంటున్న ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ వైనం రైల్వే కోడూరు మండలంలోని వెలుగు చూసింది. ఈ వ్యవహారం గత 20 ఏళ్లుగా జరుగుతున్నప్పటికీ అక్రమ మాస్టర్ల ద్వారా పొందుతున్న ఆదాయంలో ప్రతినెల సంబంధిత శాఖ ఉన్నతాధికారులు వాటాదారులు కావడంతో ఈ అవినీతి తెలిసినా బయటికి పోకుండా కప్పి పెట్టారు. వీటికి తగ్గ ఆధారాలు కూడా రెండింతలుగా ఉన్నట్లు ఉపాధి కూలీలే కాదు మండలంలోని అన్ని పంచాయతీల్లో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల ప్రజలు కూడా ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ అక్రమ ఆదాయం చాలక ప్రభుత్వానికి కుచ్చుటోపీ పెట్టి అధికారులకు అడిగినంత ఇచ్చి ఆరోగ్యంగా ఉన్న ఈ ఫీల్డ్ అసిస్టెంట్ అనారోగ్యవంతుడిగా ప్రభుత్వ పెన్షన్ కు అర్హుడిగా ప్రభుత్వ వైద్య అధికారుల వద్ద సదరం సర్టిఫికెట్లు ఫిజికల్ సర్టిఫికెట్లు పొంది గత మూడు నాలుగు ఏళ్లుగా నెలకు 6000 చొప్పున పెన్షన్ కూడా దోచుకుంటున్నాడు. ఈ విషయమై అర్హులై పెన్షన్ పొందలేని నిరుపేదలు ప్రభుత్వ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేయడం జరిగింది. అయితే సంబంధిత అధికారులు ఏమి తెలియనట్లు ఆయనకు ప్రభుత్వ పెన్షనా ఆశ్చర్యంగా ఉందని, సంబంధిత మండల శాఖ అధికారులు ఆశ్చర్య పోయినట్లు ఫిర్యాదుదారులను నమ్మించడం, ఏమి తెలియనట్లు వ్యవహరించడం చూస్తుంటే ఇతని ద్వారా ప్రతినెల ఉపాధి అధికారులకు, మండల శాఖల అధికారులకు అందుతున్న ముడుపులు ఎంతో చెప్పకనే తెలుస్తుంది. గ్రామంలోని సంపూర్ణ అనే ఉపాధి కూలీ అనారోగ్యంగా ఉండడంతో ఆమెకు పెద్ద స్థాయిలోనే చికిత్స కూడా చేయడం జరిగింది. ఆమె విశ్రాంతిలో ఉన్న సమయంలోను ఆసుపత్రిలో ఉన్న సమయంలోను ఆమె పేరుపై కూలి పనులకు వచ్చినట్లు మాస్టర్లు వేసి దోచుకోవడం ఒక ఎత్తు అయితే ప్రతినెల సుమారు పది నుంచి 20 మందికి సంబంధించిన కూలి డబ్బులను దోచుకోవడం అధికారులకు పంచడం ఈయన అవినీతిని మభ్య పెట్టుకోవడం దశాబ్దాలుగా జరుగుతూనే ఉంది. దీంతో ఉపాధి పనులే కాకుండా సొంత వ్యవసాయ పనులు కూడా ఉపాధి కూలీలతో చేయించుకుని ఇటు కూలి డబ్బులు మిగిల్చడమే కాకుండా అటు మస్టర్లు వేసి దోచుకుంటున్న వైనం ఒకరోజు కాదు, ఒక వారం కాదు, నెల కాదు ,ఏళ్ల తరబడి కొనసాగుతూనే ఉంది. గత ప్రభుత్వంలో వైసిపి ఏజెంట్గా ఉండి ఇలాంటి అవినీతికి పాల్పడి అక్రమ ఆదాయాలు సంపాదించి కూలీలు కడుపు కొట్టిన ఈ ఫీల్డ్ అసిస్టెంట్ వ్యవహారం ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎక్కడ అసలు రహస్యం బట్టబయలు అవుతుందేమోనని ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగానికి రాజీనామా చేయడం కూడా జరిగింది. అయితే ఈ అవినీతి నుంచి ఫీల్డ్ అసిస్టెంట్ తప్పుకుంటే అతని ఇచ్చిన వాటాలు ఎక్కడ అధికారులపై మోపుతారనని అతని రాజీనామాను పై అధికారుల దృష్టికి వెళ్లకుండానే వీరి ఉద్యోగాలు కాపాడుకునేందుకు అతనిని తిరిగి విధుల్లోకి తీసుకోవడం కూడా జరిగింది.

ఈ విషయమై సంబంధిత శాఖ పిడికి, అన్నమయ్య జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు రూపంలో అందజేయడం కూడా జరిగింది. దీనిపై సంబంధిత అధికారులు సక్రమమైన చర్యలు తీసుకోకపోతే పంచాయతీలోని ఉపాధి కూలీలు కలెక్టరేట్ ఎదుటే ధర్నాకు కూర్చునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. మొత్తానికి కొందరు అవినీతి అధికారుల అండదండలతో ఉపాధి హామీ అనే మంచి పథకాన్ని కొందరు దోచుకు తింటున్న సాక్షాధారాలు ఉన్న అధికారులు చర్యలు తీసుకునేందుకు వెనకడుగు వేస్తుండడం బాధాకరంగా మారింది. చూడాలి ఇప్పటికైనా ఉన్నతాధికారులు మేలుకొని అవినీతి చేస్తున్న ఉపాధి కూలీ నెంబర్ వన్ లను తొలగించి చర్యలు చేపడతారో లేదో,,,

## దమ్ముంటే తేల్చుకుందాం రండి,,

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** రామున్నీ రావణాసురుని చేస్తే పరిస్థితులు ఎలా ఉంటాయో ఊహించుకోవాలని, వైసీపీకి అమ్ముడుపోయిన చెంచాలు కూడా తనను మాట్లాడుతున్నారని , తాను బాధ్యతగల పదవిలో ఉన్నానని ఓపికగా ఉంటే హద్దు మీరి వ్యవహరిస్తున్నారని, దమ్ముంటే పదవులు పక్కనపెట్టి నేరుగా తగులుకునే ధైర్యం ఎవరికైనా ఉంటే రావాలని రాయచోటి ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వైసీపీ నాయకులకు సవాల్ విసిరారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్న నాయకులకు గట్టిగానే బదులిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం లో పదవులు అనుభవిస్తూ కష్టకాలంలో వైసీపీకి అమ్ముడుపోయిన చెంచాలు కూడా చంద్రబాబు గురించి, లోకేష్ గురించి, నాగురించి మాట్లాడుతున్నారని, అలాగే కొందరు పార్టీలోనే ఉంటూ కుక్కలుగా వ్యవహరిస్తూ టిడిపిని భ్రష్టు పట్టిస్తూ టిడిపి నాయకుల పై సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడుతున్నారని, ఇప్పటివరకు ఇలాంటి వ్యవహారాలను సహించామని అయితే హద్దు మీరి వ్యవహరిస్తుంటే రాంప్రసాద్ రెడ్డి అంటే ఏంటో అందరికీ తెలుసని, దమ్ముంటే పదవితో పని లేకుండా ఎదురుగా తగులుకునే ధైర్యం ఉంటే రావచ్చని, అలా కాకుండా చేతకాని దద్దమ్మల్లా సోషల్ మీడియాలోనూ లేక ఏవో కార్యక్రమాల లోనూ ఏదో చేశారని ఆ నాయకులు పైన మా మీద తప్పుడు ఆరోపణలు చేస్తే సహించమని, కొందరు రాయచోటిలో రాజంపేటలో ఏదో చేస్తామని పార్టీలోనే ఉంటూ ఏదో చేస్తామని చెబుతున్నారని, నీ అబ్బలకే భయపడలేదు మీకు భయపడతామా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయచోటిలో రెండు సీట్లుగా ఏర్పడితే రెండు సీట్లలో పోటీ చేస్తానని, దమ్ముంటే ఎవరు వస్తారో చూస్తానని ఆయన తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో ఎంతో బాధ్యతగా వ్యవహరిస్తున్న తమను కావాలనే రెచ్చగొడుతున్నారని, సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెడుతున్నారని, ఎదురుగా ఎదుర్కోలేని దద్దమ్మలే ఇలా వ్యవహరిస్తారని, ఎవరు మద్దతుగా లేనప్పుడే రాయచోటి ప్రజల కోసం పోరాడానని, ఇప్పుడు ఎమ్మెల్యేగా మంత్రిగా ఉన్నానని ఒకవేళ సహనం నశిస్తే రాంప్రసాద్ రెడ్డి చర్యలు ఎలా ఉంటాయో ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సి ఉంటుందని ఆయన తెలియజేశారు. అవకాశం కోసం, పదవుల కోసం, ఆస్తుల కోసం రాయచోటిలో ఎవరు పాకులాడుతున్నారో ఎవరు దోచుకున్నారో అందరికీ తెలుసు అని, గతంలో టిడిపి ఇన్చార్జిగా ఉంటూ కార్యకర్తలను పట్టించుకోకుండా వైసిపి వారితో కుమ్మక్కై గత 20 ఏళ్ళుగా టిడిపికి ఇక్కడ మనుగడ లేకుండా చేయడమే కాకుండా, నేడు అదే పార్టీలోకి వెళ్లి అమ్ముడుపోయి తనమీద ఆరోపణలు చేస్తున్నాడని,తనని నమ్మిన రాయచోటి ప్రజలకు రుణపడి ఉంటారని ఆయన తెలియజేశారు. హద్దు మీరి వ్యవహరిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, పేటీఎం వ్యక్తులతో పోస్టులు పెడితే అదే రీతిన తాము కూడా వ్యవహరిస్తామని, మహిళలను తీసుకువచ్చి వారి ఇంటి వద్ద దేహశుద్ధి చేస్తామని ఆయన హెచ్చరించారు. కొందరు నాయకులు టిడిపి పార్టీలో ఉంటూ రాయచోటి రాజంపేట నియోజకవర్గం నాయకులను హెచ్చరిస్తున్నారని, ఏంచేయగలరని రాజకీయం చేతకాక ప్రజల వద్ద మద్దతు కూడగట్టుకోలేక, వ్యక్తులపై అసత్య ఆరోపణలు చేస్తూ, వైసీపీతో కుమ్మక్కై సొంతపార్టీని భ్రష్టుపట్టించేలా వ్యవహరిస్తున్నారని ఆయన తెలియజేశారు. ఎవరి సొరిగా చెబుతున్నాం హద్దు మీరితే మాత్రం పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. అమ్ముడుపోయిన వారు కూడా నాపై కామెంట్ చేసే అర్హత ఉందా అని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు జగన్మోహన్‌రాజు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్యాయత్నం

**రాజంపేట క్రైమ్, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలంలోని దాసరపల్లి కి చెందిన చలంచెర్ల ప్రసాద్ (23) అనే యువకుడు ఆదివారం గుళికల మందు తాగి ఆత్మహత్యా యత్నం చేశాడు. చలంచెర్ల ప్రసాద్ వివాహం కాగా, భార్య ఏడాది క్రితం మృతి చెందింది. ఓ కూతురు కూడా ఉంది. మద్యానికి బానిసైన ప్రసాద్ తల్లిని మద్యం తాగేందుకు డబ్బులు అడగడంతో,తల్లి మద్యం కు డబ్బులు ఇవ్వకుండా మందలించిందని ఆత్మహత్యా యత్నం చేశాడు. రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం, పరిస్థితి విషమంగా ఉండడంతో కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.






## రైల్వే కోడూరులో సిపిఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో ఆదివారం భారత్ కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో చిట్వేల్ రోడ్డులో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ వద్ద నుండి ప్రధాన రహదారి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు 19వ నియోజకవర్గ మహాసభలను నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఇందులో పేద, బడుగు బలహీన వర్గాల ప్రజా ప్రదర్శన ద్వారా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఇందులో హక్కులను అడిగితే ఉగ్రవాదులు అంటారా దేశ సంపదను కొల్లగొడితే ఆర్థిక నేరగాళ్లే అసలైన ఉగ్రవాదులు అనే కార్యక్రమాల ద్వారా ప్రజా సమస్యలను ఈ కార్యక్రమంలో గళ మెత్తుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎల్ నరసింహులు పి మహేష్ సీనియర్ నాయకులు మలిశెట్టి రాహుల్ మలిశెట్టి వెంకటయ్య నియోజకవర్గం కార్యదర్శి జ్యోతి చిన్నయ్య సహాయ కార్యదర్శి పండు గోలమణి గంగాధర్ మురళి నారాయణ తదితరులు పాల్గొని ప్రజా సమస్యల పట్ల పాలకులు త్వరగా పరిష్కరించాలని వారు ఈ కార్యక్రమంలో ద్వజమెత్తారు.

## హెల్మెట్ దరిద్దాం.. ప్రాణాన్ని రక్షించుకుందాం



**వీరబల్లి మేజర్ న్యూస్:** ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ను ధరించి ప్రాణాన్ని రక్షించుకోవాలని వీరబల్లి ఎస్సై నరసింహారెడ్డి పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాన్ని నడిపేటప్పుడు యాక్సిడెంట్ కు గురవుతారు. అయితే యాక్సిడెంట్ కు గురైనప్పుడు హెల్మెట్ ధరించకపోవడం వల్ల చాలామందికి మరణాలు సంభవి స్తున్నాయన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ను కచ్చితంగా దరించాలని ఒకవేళ వాహనం నడిపేటప్పుడు మొదటి సారి హెల్మెట్ ధరించకుండా నడిపినట్లయితే వారిపైన చట్ట ప్రకారం అపరాధరుసుము వేయడం జరుగుతుందని, రెండవ సారి కూడా హెల్మెట్ లేకుండా నడిపితే ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ హెల్మెట్ ను ధరించి వాహనాన్ని నడపాలని ఎస్.ఐ. నరసింహారెడ్డి తెలిపారు.

## ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టును ఖండిస్తూ వైసీపీ నేతల నిరసన



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** రెడ్ బుక్ రాజ్యాంగంతోనే రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిపై అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేశారని మదనపల్లె వైసీపీ యూత్ వింగ్ అధ్యక్షుడు హర్షవర్ధన్ రెడ్డి ఆరోపించారు.ఆదివారం హర్ష ఆద్వర్యంలో ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టును ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రెడ్ బుక్ పాలన రాజ్యాంగానికి విరుద్ధమని ఇది చాలాకాలం సాగదన్నారు.ఎంపీ మిథున్ రెడ్డిపై మద్యం కుంభకోణం అక్రమ కేసు నమోదు చేసి జైలుకు పంపాలని కూటమి నేతలు ఎప్పటి నుంచో పథకం పన్ని జైలుకు పంపారన్నారు.2029లో జగనన్న పాలన వస్తుందని అప్పుడు ఎవరినీ వదలమని స్పష్టం చేశారు.కూటమి నేతల లెక్క తేల్చి అసలు,వడ్డీతో కలిపి చెల్లిస్తామంటూ హర్షవర్ధన్ రెడ్డి హెచ్చరించారు.మునిసిపల్ చైర్ పర్సన్ మనూజ మాట్లాడుతూ కూటమి నేతల కుట్రలు,కుతంత్రాలకు అడ్డు అదుపూ లేకుండా పోతోందన్నారు.వైసీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం వాళ్లకు పరిపాటిగా మారిందని విమర్శించారు.వీరి ఆటలు చాలాకాలం సాగవని,జగనన్న ప్రభుత్వం రాగానే అందరి లెక్కలు తేలుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ నాయకులు కౌన్సిలర్ నరి బాబాయ్,లోకేష్ రాయల్, 24వ వార్డ్ కౌన్సిలర్ రేణుక,స్టూడెంట్ యూత్ వింగ్ అధ్యక్షుడు అశోక్ రాయల్,పూర్ణ,కౌశిక్ రాజు,ఫిరోజ్,గిరీష్,దీపక్,సుధా,రవి,నక్కలదిన్నె శివ,నవీన్, సోము, సునీల్,గణేష్,పవన్ తేజ,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు సభ్యులు పి వి మిథున్ రెడ్డి అరెస్ట్ అప్రజాస్వామికం

### -యలగచర్ల శివప్రసాద్ రెడ్డి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని ఒక పథకం ప్రకారమే కూటమి ప్రభుత్వం అరెస్టు చేసి జైలుకు పంపిందని ఇది అప్రజాస్వామికమని అన్నమయ్య జిల్లా వైసీపీ యూత్ అధ్యక్షులు యలగ చర్ల శివప్రసాద్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వైసీపీ నాయకులను టార్గెట్ చేసుకొని అరెస్టులు చేయడం జరుగుతున్నదని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. కేవలం మద్యం పాలసీలో గోల్మాల్ జరిగిందని కక్ష కట్టి మిథున్ రెడ్డిని అరెస్టు చేయడం వారి అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో పెద్ది రెడ్డి కుటుంబం అంటే ఒక బ్రాండ్ అని మంచితనానికి మారుపేరుగా పెద్ది రెడ్డి కుటుంబం ఎంతోమందికి దారి చూపిన మహా నాయకులని వారు అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయన కుమారుడు కేవలం కక్షపూరిత రాజకీయాలు చేస్తూ వైసీపీ టార్గెట్ చేసి అందరిని జైలుకు పంపాలని దురుద్దేశంతో పరిపాలన చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే వైసీపీకి చెందిన ప్రముఖుల అందరిని జైలులో వేసి చిత్రహింసలకు గురిచేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని ఆయన విమర్శించారు. వైసీపీలో సీనియర్లుగా ఉన్న నేతలందరిని ఇబ్బందులు పాలు చేసి వారిని ఏదో ఒక బినామీ కేసులు ఇరికించి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్రంలో అణచివేసి వైసీపీని రూపుమాపు చేయాలని ఖర్చుతో కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని వారు అన్నారు. రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను గమనిస్తున్నదని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసిపికి తీరని మెజార్టీ వస్తుందని ఉచిత హామీలను ఇచ్చిన కూటమి ప్రభుత్వాన్ని ఎండగడతారని యూత్ లీడర్ యలగ చర్ల శివప్రసాద్ రెడ్డి సమాధానమిచ్చారు.

## ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయడం అన్యాయం

### -కక్ష సాధింపు చర్యలు మానుకోకుంటే మూల్యం చెల్లించక తప్పదు






**వీరబల్లి. మేజర్ న్యూస్:** రాజంపేట పార్లమెంటు సభ్యులు ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయడం చాలా అన్యాయమని మండల వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ,గాలివీటి విజయభాస్కర్ రెడ్డి, ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి ,మండల కన్వీనర్ మణిరాజు తీవ్రంగా ఖండించారు. వారు ఆదివారం మండల కేంద్రంలో విజయభాస్కర్ రెడ్డి నివాసంలో స్థానిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో దుర్మార్గం పాలన కొనసాగిస్తున్న కూటమి ప్రభుత్వం ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చేయడం చాలా దారుణమని తెలిపారు. జగన్మోహన్ రెడ్డికి సానుకూలంగా, తోడుగా, పార్టీకి అండగా ఉంటున్న పెద్దిరెడ్డి కుటుంబాన్ని లేనిపోని నిందలు వేసి ప్రజల్లోకి చెడ్డపేరు తేవాలని దురుద్దేశంతో కక్ష సాధింపుతో చంద్రబాబు నాయుడు ఈ విధంగా చేయడం దుర్మార్గం పని అన్నారు. ఎటువంటి ఆధారాలు లేకపోయినా ఏ ఫోర్ ముద్దాయిగా చేర్చి విచారణ పేరుతో తీసుకువచ్చి అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. కక్ష సాధింపు చర్యలు మానుకోకుంటే రాబోవు కాలంలో మూల్యం తప్పకుండా చెల్లించవలసి వస్తుందన్నారు.ఎన్నికల ప్రచారంలో ప్రజలకు లేనిపోని ఆపద్దాలు చెప్పి సూపర్ సిక్స్ పథకాలు పెట్టి చివరికి పథకాలను అమలు చేయలేక ప్రజలను మైండ్ ను డైవర్షన్ చేస్తూ ఇటువంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. గత ఎన్నికల్లో పెద్దిరెడ్డి కుటుంబం లో ముగ్గురు వ్యక్తులు గెలవడం తో ఓరవలేక కడుపు మంటతో , దెబ్బతీయాలని దురుద్దేశంతో కూటమి ప్రభుత్వం నాయకులు అక్రమాలకు పాల్పడుతూ వైఎస్ఆర్సిపి నాయకులు పైన, ఎమ్మెల్యేల పైన తప్పుడు కేసులు బనాయిస్తూ విచారణ పేరుతో అరెస్టులు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు ఎన్ని కుతంత్రాలు కుట్రలు చేసిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబాన్ని ఏమి చేయలేరన్నారు. ఎందుకంటే ఏ అన్యాయాలకు, అక్రమాలకు పాలపడకుండా ప్రజల వైపు ఉంటూ ప్రజలకు సేవ చేస్తూ వస్తూ ఉన్నారు. అటువంటి కుటుంబ నాయకుల పైన బురద జల్లడం ప్రయత్నించడం మంచిది కాదన్నారు. ఏప్పటికైనా న్యాయమే గెలుస్తాదని తెలిపారు. ఇప్పటికైనా కక్ష సాధింపు చర్యలు మానుకొని ప్రజలకు చెప్పిన హామీలను నెరవేరుస్తూ పరిపాలన సాగించాలని వారు సూచించారు. అలా చేయని పక్షంలో రాబోయే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్తారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ నాయకులైన చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడం నాగభూషణం మండల రైతు విభాగం అధ్యక్షులు శ్రీరాములు రెడ్డి, అన్నమయ్య జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు నరేష్ స్వామి, వైఎస్ఆర్సిపి పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, పంచాయతీరాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి వీరనాగిరెడ్డి, రాష్ట్ర యువత విభాగం ప్రధాన కార్యదర్శి వివేకానంద రెడ్డి, నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత ఘనంగా పులి శ్రీనివాసులు జన్మదిన వేడుకలు

**కెవిపల్లి,మేజర్ న్యూస్:** ఏపీజేవైఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు సునకంటి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఈరోజు గిరిజన బిడ్డ, గిరిజనులు ఆరాధ్య దైవంగా భావించే అటువంటి , గిరిజన అభివృద్ధికై కొన్ని దశాబ్దాలుగా, నిరంతరం కృషి చేస్తున్నటువంటి పులి శ్రీనివాసులు గారి జన్మదిన వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని గిరిజన అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నటువంటి పులి శ్రీనివాసులు అభినందించదగ్గ వ్యక్తిని వారి సేవలు ఎప్పుడు గిరిజన జాతికి ఉపయోగపడాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కిల్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ గిరిజనుల బిడ్డని గిరిజనుల సమస్యల కొరకే అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి పులి శ్రీనివాసులు గారు ఉద్యోగి అయినప్పటికీ వారి జీతంలో సగభాగం గిరిజన జాతికి ఖర్చు పెడుతూ వారి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేయడం అనేది సంతోషకరమైన విషయం అని తెలియజేశారు. .ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు ఏపీజేవైసీస్ నాయకులు సిద్దయ్య, ప్రవీణ్ బోన్స్ లే , మహేష్ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టును బిజెపి స్వాగతిస్తుంది




### పోతుగుంట రమేష్ నాయుడు

**రాజంపేట,మేజర్ న్యూస్:** ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టును బిజెపి స్వాగతిస్తుందని పోతుగుంట రమేష్ నాయుడు తెలియజేశారు. ఆదివారంరాజంపేట లోని బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద లిక్కర్ స్కామ్ గా మన ఆంధ్రప్రదేశ్లో గత వైసిపి ప్రభుత్వంలో వేలకోట్ల రూపాయలు ప్రజా ధనాన్ని దోచుకుని ప్రజల ఆరోగ్యం పైన దెబ్బ కొట్టిన వారు వైసిపి నాయకులని, వారిలో ప్రధాన పాత్ర పోషిస్తున్న మన రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టును బిజెపి స్వాగతిస్తుందని అన్నారు.మిథున్ రెడ్డి దేశంలోనే అతిపెద్ద లిక్కర్ స్కాంలో భాగమయ్యారని,ఇది రాజకీయ ప్రతీకార కేసు అన్న వైసీపీ ఆరోపణను తోసిపుచ్చిన పోతు గుంట."ఈ చర్య మన ప్రభుత్వం, ముఖ్యంగా పోలీసు శాఖ నిబద్ధతను స్పష్టం చేస్తుంది" అని వారు అన్నారు. మిథున్ రెడ్డి దేశంలోనే అతిపెద్ద మద్యం కుంభకోణంలో భాగమయ్యారని, అక్కడ ఆయన ఎక్సైజ్ విధానాలను తారుమారు చేసి, మద్యం ఆటోమేటిక్ ఆర్డర్ ప్లేస్మెంట్వ్యవస్థనుమార్చారనిపోతుగుంట ఆరోపించారు. కొంతమంది సరఫరాదారు లకు మాత్రమే ప్రయోజనం చేకూర్చే చొరవలను కూడా ఆయన తీసుకున్నారు. వారి ద్వారా ఆయన కిక్బ్యాక్లు సేకరించి షెల్ కంపెనీల ద్వారా నిధులు సమకూర్చారు" అని అన్నారు.ఇది రాజకీయ ప్రతీకార కేసు అని వైసీపీ చేసిన ఆరోపణను వారు తోసిపుచ్చారు. "వేలాది మంది అమాయక ప్రజల జీవితాలను నాశనం చేసిన మద్యం కుంభకోణంలో భాగమైనవారందరినీన్యాయస్థానం ముందు నిలబెట్టడానికి కుటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. అతి త్వరలో ఈ కుంభకోణంతో సంబంధం ఉన్న మిగిలిన పెద్ద చేపలను కూడా అరెస్టు చేయాలన్నారు. సుప్రీంకోర్టు ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్ను తోసిపుచ్చిన ఒక రోజు తర్వాత మిథున్ రెడ్డి అరెస్టు జరిగింది. అంతకుముందు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కూడా ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్ను కొట్టివేసింది. 2019-24లో అమలు చేసిన మద్యం పాలసీలో పెద్ద ఎత్తున అవకతవకలు, నిధుల దుర్వినియోగం జరిగినట్లు సిట్ గుర్తించింది.ఈ కేసులో సిట్ ప్రాథమిక ఛార్జిషీట్ దాఖలు చేసిన కొన్ని గంటల తర్వాత మిథున్ రెడ్డి అరెస్టు జరిగింది. సిట్ అధికారులు ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదికలతో పాటు ఏసీబీ కోర్టులో 300 పేజీలఛార్జిషీట్నుదాఖలు చేశారు. మద్యం కుంభకోణంలో ఇంకా మిగిలిన పెద్ద తలకాయలు అందర్నీ అరెస్టు చేసి ప్రజాధనాన్ని దోచుకున్న సొమ్మును రికవరీ చేయాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చారాష్ట్రఅధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ మండల ఉపాధ్యక్షులు డాక్టర్ రేణు ప్రసాద్ రాజు పట్టణ ప్రధాన కార్యదర్శి ఎం గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎస్ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడిపించండి



### – నాగూర్ వలికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచనలు

మదనపల్లె,మేజర్ న్యూస్ : ఏపీఎస్ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడిపించాలని మదనపల్లె - 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా)కి రాష్ట్ర రవాణా,యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచించారు. ఆదివారం చిన్నమండ్యం మండలం,పడమటికోన పంచాయతీ,బోరెడ్డిగారిపల్లెలో విరుపాక్షమ్మ బోనాలు అంగరంగవైభవంగా జరిగాయి.ఇందులో భాగంగా మంత్రిని ఆయన నివాసంలో రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు పఠాన్ ఖాదర్ ఖాన్,చీకలబైలు సర్పంచ్ మండ్యం ప్రభాకర్,ప్రవీణ్ రాయల్,నాయి బ్రాహ్మణ సమితి సభ్యులు ప్రభాకర్,సీబిఎన్ రెడ్డి శేఖర్,బండి అమర,టెంపర్ రాజేష్ తదితరులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.ముందుగా నాగూర్ వలికిమంత్రిశుభాకాంక్షలుతెలిపారు.ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ మంత్రి ఎంతో ఆప్యాయంగాపలకరించారన్నారు.మండిపల్లి కుటుంబానికి రాయచోటి నియోజకవర్గం ప్రజలకు మంచి అనుబంధంఉందన్నారు.అంతేకాకుండా ఆయన సూచనలు,సలహాలతో మదనపల్లె ఆర్టీసీ - 1,2 డిపోలనుఅభివృద్ధిపథంలోనడిపిస్తామని స్పష్టం చేశారు.అనంతరంమంత్రినిశాలువాతోఘనంగా సత్కరించారు. ఈ బోనాలకు జిల్లా నలుమూలల నుండి ప్రజలుతరలివచ్చిమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.



# సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు

### 20వ వార్డు తొలి అడుగులో ఎమ్మెల్యే జహా వెల్లడి – ఘనస్వాగతం పలికిన కౌన్సిలర్ పచ్చిపాల తులసి రామకృష్ణ



**మదనపల్లె,మేజర్న్యూస్ :** సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందు తున్నాయని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం 20 వార్డులో ఆయన విస్తృతంగా పర్యటించారు.ముందుగా కౌన్సిలర్ పచ్చిపాల తులసి రామకృష్ణ ఆచారి దంపతులు ఎమ్మెల్యేకి శాలువా, పూలమాలతో ఘనస్వాగతం పలికారు. ఇందులో భాగంగా మంగళ వీధి,శాస్త్ర వీధి ప్రాంతాలలో ఇంటింటా తిరుగుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన విజయాలను ప్రజలకు వివరిస్తూ,ప్రజా సమస్యలను ప్రజల నుండి స్వీకరించి అధికారులతో తక్షణ పరిష్కారానికి చర్యలు చేపడుతూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముం దుకు సాగారు.సంస్థాగతఎన్నికలపరిశీలకులు గురుమూర్తి గౌడ్,సురేష్ రాజులతో కలిసి కరపత్రాలను పంచుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందించి మాట నిలుపుకున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని గుర్తుచేశారు.ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అర్హులైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారుల ఇంటికెళ్లి స్వయంగాఎమ్మెల్యే చేతుల మీదుగా అందిస్తూ,ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు.అనంతరం కౌన్సిలర్ తులసి రామకృష్ణ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందన్నారు.ఎమ్మెల్యేషాజహాన్బాషా సారథ్యంలో మదనపల్లి నియో జకవర్గం అన్ని విధాల అభివృద్ధిసాధిస్తోందన్నారు.పట్టణంలోని అన్ని వార్డులలో మౌలిక సదుపా యాలు కల్పనకు పెద్దపీట వేస్తున్నారని,తద్వారా ప్రజల అభిమానాన్ని చోరగొంటున్నారనికొనియాడారు.కార్యక్రమంలోజెవి రమణ, రాయచోటిశశికుమార్,బీదంగురునాథ్ యాదవ్,బెల్లె రెడ్డిప్రసాద్,బాలుస్వామి,శ్రీరామ సహదేవ నాయుడు,శ్యామలమ్మ,ఆర్ఎస్షంషీర్,నాదెండ్లబాబు నాయుడు,శివప్రసాద్,జీవినాయుడు, సంగం హరి,పెద్ద సంఖ్యలోతెలుగుదేశంపార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఆడికృతిక

### సతీసమేతుడై సుబ్రహ్మణ్యం స్వామి ఊరేగింపు

### భక్తిశ్రద్ధలతో కృతిక జరుపుకున్న ఆర్యవైశ్యులు



**చిట్వేలి, మేజర్న్యూస్ :** మండల కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలోఆదివారం,ఉదయంనుండి ఆడికృతిక సందర్భంగా సుబ్రహ్మణ్యం స్వామివారికిసతీసమేతుడైపూజలుఅందుకున్నారు. విశేషాలు అభిషేకాలు ప్రత్యేక పూజారి కార్యక్రమాలు అమ్మవారి శాలలో నిర్వహించారు. అత్యంత భక్తి శ్రద్ధలతో ఆర్యవైశ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం సుబ్రహ్మణ్యం స్వామి, సతీసమేతుడై భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆడి కృతిక సందర్భంగా విశిష్టతను వచ్చిన భక్తులకు వివరించారు. స్వామి వారి ముందుకేరళకు సంబంధించిన వేషధారణలతో వాయిద్యాలతో అలరింప చేశాయి పురవీధుల్లో స్వామి వారు తిరుగుతూ భక్తులకు ప్రసాదాన్ని కూడాఅందజేశారు.ఉత్సవమూర్తులఊరేగింపుపూర్తి కాగానే స్వామివారికి ప్రత్యేకపూజారికార్యక్రమాలునిర్వహించారు. తీర్థప్రసాదాల వినియోగాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు,ఆర్యవైశ్య సంఘం మహిళ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# అబ్దుల్ సుభాన్ సామాజిక సేవలు స్ఫూర్తిదాయకం



### ఆయన ఒక వ్యక్తి కాదు వ్యవస్థ..! – కులమతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ జిల్లా కడప ఒంటిమిట్ట మలకటపల్లి క్రాస్ నందు జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ చైర్మన్ అబ్దుల్ సుభాన్ లాంటి దాతలు ఊరికి ఒకరు ఉంటే ఆకలి కేకలు, అనారోగ్యం, కష్టాలు పేదల గడప దాటి వారి ఇళ్లలోకి వెళ్ళవని ఏక్తా యాంటీ కరప్షన్ సంస్థ జాతీయ మీడియా అధ్యక్షులు డాక్టర్ సర్ఫరాజ్ జలాలి అన్నారు. జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ ఖ్వారీ అబ్దుల్ సుభాన్ ఆదివారం ఒంటిమిట్ట మండలం మలకాట్ పల్లి క్రాస్ లోని మదరసా జామియా నూరుల్ ఇస్లాంఆవరణలోభారీవిందుఏర్పాటు చేశారు. నిరుపేదలు, వ్యాధిగ్రస్తులు,దివ్యాంగులకు ఒక్కొక్కరికి రూ. 500 చొప్పున నెలవారీ పెన్షన్లు, కూరగాయలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సర్ఫరాజ్ మాట్లాడుతూ పేదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పింఛన్లు పంపిణీ చేస్తుందన్నారు. అయితే అర్హులకు కొన్ని సర్టిఫికెట్లు, రేషన్ కార్డులు లాంటివి పొందటంలో ఆలస్యం అయితే వారికి సకాలంలో పింఛన్లు రావని చెప్పారు. ఉదారవాది అయిన అబ్దుల్ సుభాన్ అలాంటి వారిని గుర్తించి తన సొంత డబ్బులు ఒక్కొక్కరికి రూ. 500 లు చొప్పున ఇవ్వడం హర్షనీయమన్నారు. అబ్దుల్ సుభాన్ ఇక్కడ ఒక వ్యవస్థనే ఏర్పాటు చేశారని కొనియాడారు. కుల మతాలకతీతంగా ఆయన చేస్తున్న సామాజిక సేవలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకమన్నారు. అనంతరం డాక్టర్ అబ్దుల్ సుభాన్ మాట్లాడుతూ ప్రతినెలా క్రమం తప్పకుండా మదరసాలో పింఛన్ల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తల్లి గర్భంలో ఉన్నప్పుడు మనకు ప్రపంచం అంటే ఏమిటో తెలియదన్నారు. ఆపై తల్లి ప్రసవించాక కనులు తెరుస్తామని, తదుపరి కనులు మూస్తే మరణమని ఈ మధ్యలోనిదే జీవితంఅన్నారు.అవసరంఉన్నవారికి సహాయం చేయడంలో ఎంతో ఆత్మ సంతృప్తి ఉంటుందన్నారు. ప్రపంచ సంపదంతా దేవునికి చెందుతుందని కానీ అది ఆయనకు తృణప్రాయం అన్నారు.మానవులం అయిన మనం జీవించినంత కాలం నీతి, నిజాయితీగా బ్రతకాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంత భాగం పేదలకు సహాయ సహకారాలు అందించేందుకు కేటాయించాలని, ఖురాన్ కూడా ఇదే చెబుతుందని అన్నారు.తనచివరిశ్వాసవరకుసామాజిక సేవ కార్యక్రమాలు కొనసాగుతాయని ప్రజాసేవను నిరంతరం కొనసాగిస్తామనిస్పష్టంచేశారు.అంతేకాకుండా పేదలకు ఉచితంగా ఆయుర్వేదవైద్యాన్నిఅందిస్తున్నామని తెలిపారు. మదరసాలో ఉన్న ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య, అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించి వారిని ఉన్నతంగా తీర్చి దిద్దుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏక్తా యాంటీ కరప్షన్ స్వచ్ఛంద సంస్థ జాతీయ చీఫ్ జనరల్ సెక్రెటరీ కె.అబ్దుల్ రెహ్మాన్, తమిళనాడు ఇన్చార్జ్ షేక్ మహబూబ్ బాషా, తెలంగాణ ఇంచార్జ్ షేక్ ఇమాముద్దీన్, స్టేట్ యూత్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్,ఒంటిమిట్ట పరిసర ప్రాంతాల ప్రజలు,ఇమామ్ లు,మౌజన్లు పాల్గొన్నారు.




# హార్శిలీహిల్స్ క్రాస్‌లో బాబు షూరిటీ – మోసం గ్యారంటీ

### – పెద్దఎత్తున హాజరైన వైఎస్సార్సిపి శ్రేణులు

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి ఆదేశాల మేరకు బి.కొత్తకోట మండలంలోని హార్శిలీహిల్స్ క్రాస్ నందు ఆదివారం బి.కొత్తకోట మండలం వైఎస్ఆర్సిపి విస్తృతసాయి సమావేశంలో బాబు షూరిటీ – మోసం గ్యారంటీ,రీ కాలింగ్ బాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని మండలస్థాయిలో నిర్వహించారు. నియోజవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు రెడ్డిహరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బి.కొత్తకోట మండల వైసీపీ అధ్యక్షుడు ప్రదీప్ రెడ్డి,బి.కొత్తకోట పట్టణం వైసిపి అధ్యక్షుడు సి.ఆర్.చిన్నికృష్ణ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల పేరుతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. ఏడాది కాలంలోనే కూటమి ప్రభుత్వంపై పూర్తి వ్యతిరేకత ఉందన్నారు.ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి త్వరలో జరగబోవు సంస్థాగత ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నియోజకవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు నేరెళ్ల రెడ్డి హరి, హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కంచి బలరాం రెడ్డి,వైసీపీ మండల కన్వీనర్ ప్రదీప్ రెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షుడు సి.ఆర్ చిన్నికృష్ణ,ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ కంచి కళ్యాణ్ కుమార్ రెడ్డి,వైస్ ఎంపీపీ ఖాదర్ వలీ,జడ్పిటిసి రామచంద్ర యాదవ్,హౌసింగ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కంచి సురేందర్ రెడ్డి, స్టేట్ మైనార్టీ మెంబర్ ఎస్.ఎస్ ఫయాజ్, కో–ఆప్షన్ మెంబర్ నాసర్,విద్యార్థి విభాగం నియోజవర్గం అధ్యక్షుడు అభిలాష్ రెడ్డి,వైసిపి నాయకులు ఎం.ఎల్.ఓ ఇంతియాజ్, సబ్జీ,తరుణ్‌రెడ్డి,సాయి,తుమ్మగింజలుజనార్ధన్,జి.చాంద్‌భాష, నరసింహనాయుడు,దశరథ రెడ్డి, డ్రైవర్‌రాజా,సోము, బీసీ కాలనీ బాబాజాన్, బి.కొత్తకోట మండలం సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు ,ప్రజాప్రతినిధులు,వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# రామ చెల్లమ్మ తల్లికి బోనాలు

**సిద్ధవటం మేజర్‌న్యూస్:** సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచా యతీ మందపల్లి గ్రామసమీపాన వెలసిన రామ చెల్లమ్మ తల్లికి ఆదివారం ఉదయం గ్రామస్తులు బోనాల సమర్పించారు ఈ సందర్భంగా భాకరాపేట గ్రామంలో వెలిసిన గ్రామదేవత గంగమ్మ తల్లికి కయా కర్పూరం సమర్పించి పూజలు నిర్వహించిఅక్కడనుండికాలినడకగా బోనాలతో మహిళలు రామచెల్లమ్మ తల్లి దగ్గరికి చేరుకొనిఅక్కడ అమ్మవారికి పొంగళ్ళు వండి పసుపు కుంకుమ వేపాకులతో అమ్మవారిని రామ చెల్లమ్మ తల్లిని అలంకరించి బోనాలు సమర్పించారు. గ్రామస్తు లు పెద్దలు పిల్లలుమహిళలుపెద్దఎత్తున పాల్గొన్నారు



# కొత్తకోడూరును అభివృద్ధి చేస్తాం : చైర్మన్ ముక్క ,విప్ శ్రీధర్



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్:**
రైల్వేకోడూరు మండలంలో కొత్త కోడూరును సందర్శించిన చైర్మన్ ముక్కారూ పానంద రెడ్డి ,ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ గ్రామ ప్రజల సమస్యలపై స్పందించి తక్షణ చర్యలు తీసుకున్న నేతలుగ్రామ ప్రజల అభ్యర్థనపై వెంటనే స్పందించిన ముక్కా రూపానంద రెడ్డి ,అరవ శ్రీధర్ కొత్త కోడూరులో సమస్యలను స్వయంగా పర్యవేక్షించిన ముక్కా రూపానంద రెడ్డి మరియు అరవ శ్రీధర్ వెంటనే ప్రారంభమైన అభివృద్ధి చర్యలు గంగమ్మ దేవస్థానం, మసీద్ అభివృద్ధి కి హామీ ఇచ్చిన ముక్కా రూపానంద రెడ్డి ధార్మిక ప్రదేశాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటానన్న చైర్మన్, ఎమ్మెల్యే, రెండు రోజులు క్రితం రైల్వే కోడూరు పార్టీ కార్యాలయానికి విచ్చేసిన రైల్వే కోడూరు మండలం, న్యూ కోడూరు గ్రామ ప్రజలు, గ్రామ సమస్యలను వివరించి తమ గ్రామాన్ని సందర్శించాల్సిందిగా పార్టీ నేతలను కోరారు. దీనిని పురస్కరించుకుని రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి , ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ తో కలిసి కొత్త కోడూరు గ్రామాన్ని సందర్శించారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న కరెంటు కోత, డ్రైనేజీ రోడ్డు సమస్యలు, మంచినీటి లోపం వంటి సమస్యలను స్వయంగా పర్యవేక్షించిన నేతలు, అక్కడి సమస్యలపై తక్షణ స్పందించారు. వెంటనే గ్రామానికి అవసరమైన స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయించడం, చెడిపోయిన కరెంట్ వైర్లను సరిచేయించడం వంటి పనులు ప్రారంభించడాన్ని ప్రజలు హర్షంతో స్వాగతించారు.అలాగే మిగిలిన సమస్యలపై కూడా త్వరితగతిన ప్రభుత్వం తరఫున సహాయం అందేలా చూస్తామని, గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ , చైర్మన్ రూపానంద రెడ్డి హామీ ఇచ్చారు.పిలిచిన వెంటనే స్పందించి, గ్రామానికి వచ్చి తక్షణమే చర్యలు చేపట్టిన నేతల సేవాభావానికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల పక్షాన నిలుస్తున్న నేతలు పార్టీ పట్ల నమ్మకాన్ని మరింత పెంచుతున్నారని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కూటమినేతలు పాల్గొన్నారు.అనంతరం ముక్కా రూపానంద రెడ్డి అదే గ్రామంలో ఉన్న గంగమ్మ తల్లిదేవస్థానం మసీద్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధి అవసరాల గురించి వివరంగా తెలుసుకున్నారు. దేవాలయం మసీద్ పరిసరాల్లోతగిన సౌకర్యాల కొరత, మౌలిక సదుపాయాల అవసరాలువంటి అంశాలను స్థానికుల నుంచి స్వయంగా తెలుసుకున్న ఆయన, తాను ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసేవిధంగా చూస్తానని హామీ ఇచ్చారు. అవసరమైన అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహాయం అందిస్తానని రూపానంద రెడ్డి స్పష్టం చేశారు.అధ్యాత్మిక స్థలాల అభివృద్ధితో పాటు సామాజిక సమగ్రతకు కృషి చేయడమే తన ధ్యేయమని ఆయన పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కుటమి నాయుకులు, ప్రజలు పాల్గొన్నారు.



# హార్సీలీహిల్స్‌లో పర్యాటకుల రద్దీ

- ఆహ్లాదకర వాతావరణంలో సందడి



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం,ఆంధ్ర ఊటీగా ప్రసిద్ధిగాంచిన హార్సీలీహిల్స్ పర్యాటకులతో ఆదివారం రద్దీగా మారింది.ముఖ్యంగా సెలవుకావడంతోబంధుమిత్రులతో కలిసి ఆహ్లాదకరమైన వాతావరణంలో సందడిచేశారు.పిల్లలు ఆటపాటలతో కేరింతలు కొట్టారు.ఈ సందర్భంగా పలువురు పర్యాటకులు హార్సీలీహిల్స్ అందాలు ప్రకృతి రమణీయమని, పనులు ఒత్తిడి నుండి ఉపశమనం లభించిందన్నారు.పర్యాటక శాఖ అధికారులు అన్ని వసతులు కల్పించారు.ఇక వేసవి కాలంలో పర్యా టకులు నిరంతరం హార్సీలీహిల్స్ కు వచ్చి విశ్రాంతి తీసుకుంటారు.



# నేడు విద్యుత్‌కు అంతరాయం

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** 33/11 కేవీ తాళ్లపాక ఫీడర్ నందు చెట్లు కొట్టు కారక్రమం మరియు మరమత్తులు చేయదలిచాము కనుక నందలూరు, పాటూరు, ఆల్విన్, చింతకాయల పల్లె , యన్ టి పల్లె, చిన్నాయగరి పల్లి, తాళ్లపాక సబ్ స్టేషన్స్ పరిసర గ్రామీన ప్రాంతాలలో 'విద్యుత్ సరఫరా' ఉదయం8.00నుంచిమధ్యాహ్నం1.00గంటలవరకు నిలిపి వేయబడుననీ, కనుక వినియోగ దారులు విద్యుత్ సంస్థకు సహకరించ వలసినదిగా కోరడం అయినదనీ,గతశనివారంఈకార్యక్రమం చేయదలిసినాము కానీ సోమన్యనాధ స్వామిఉత్సవాలుకారణంగాచేయలేదనీ డిఈఈ సురేంద్రనాథ్ తెలియజేశారు.

## అభయ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**రాజంపేట,మేజర్ న్యూస్ :** రాజంపేటలోని వైబియన్ పల్లిలో వెలసి ఉన్నశ్రీశ్రీఅభయఆంజనేయస్వామిదేవస్థానంలో ఆడికృతిక సందర్భంగా ప్రత్యేకపూజలు,దఅభిషేకాలు,వడమాలఆలయ ప్రధానఅర్చకులు అప్పలా చారిశేషాద్రిస్వామివారిసమక్షంలోనిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తునభక్తులు మహిళలుపాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# పథకం ప్రకారమే ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్ట్


- స్వేచ్ఛను హరించేలా కూటమి ప్రభుత్వ విధానాలు - వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి నరేష్ కుమార్ రెడ్డి ఆరోపణలు

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పథకం ప్రకారమే రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అరెస్టు చేశారని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి ,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి ఆరోపించారు.ఆదివారం తన నివాసంలో జెడ్పిటిసి ఉదయ్ కుమార్,మునిసిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డిల,తట్టి శ్రీనివాసులు రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ రెడ్డి మాట్లా డుతూ ముందుగానే లిక్కర్ స్కాంపై ఓ కథనం సృష్టించి అందులో ఎంపీని పాత్రధారిగా చేసి కూటమి ప్రభుత్వం పన్నాగం పన్నిందన్నారు.ఏ ప్రభుత్వానికైనా కొన్ని నిర్దిష్టమైన చట్టాలు ఉంటాయని,వాటిని సక్రమమైన పద్ధతిలో వినియోగించాలన్నారు.కూటమి ప్రభుత్వం అలా కాకుండా చట్టాలను తమ పరిధిలోకి తీసుకొని ఇష్టానుసారంగా వ్యవహరిస్తోందని,ఇది మంచి పద్ధతి కాదని




ఆయన పేర్కొన్నారు.లిక్కర్ పాలసీలో విధివిధానాలు అన్ని ఒక పద్ధతిలో జరుగుతాయని, పాలసీలు ఒక వ్యక్తి తయారు చేసేవి కాదన్నారు.ఏపీలో కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు ప్రజల స్వేచ్ఛను హరించే విధంగా ఉన్నాయన్నారు.ఎటువంటి ఆధారాలు లేకుండానే ఎంపీని అరెస్టు చేయడం సమంజసం కాదని,భవిష్యత్తులో సామాన్య ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకుంటేనే భయంగా ఉందన్నారు.ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టును తాము తీవ్రంగా ఖండిస్తున్నామని,ఆయన కడిగిన ముత్యంలో బయటికి వస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# బీజేపీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎల్లంపల్లి ప్రశాంత్



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణానికి చెందిన ఎల్లంపల్లి ప్రశాంత్ మరోసారి నియమితుల య్యారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ బిజెపికి తాను చేసిన సేవలను గుర్తించి మరోసారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం ఆనందంగా ఉంద న్నారు.తన ఎంపికకు సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్,జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్,మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్,జిల్లా ఇంఛార్జ్ చంద్ర మౌళి,రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ తదితరులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాన న్నారు.అలాగే నరేంద్ర మోడీ సంకల్ప భారత్ దిశగా పార్టీ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తానని స్పష్టం చేశారు.జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని స్పష్టం చేశారు.పార్టీ నాయకులు ఇప్పటి వరకు తనకు అందించిన సహాయ, సహకారాలు భవిష్యత్తులో కూడా అందించాలని కోరారు.

# రైల్వే కోడూరులో భారీ నష్టాన్ని చవి చూసిన మామిడి రైతులు, వీరికి దిక్కెవరు?



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మార్కెట్ యార్డులో ప్రతి ఏటా కోట్లలో మామిడి కాయల వ్యాపారం జరుగుతుందని ఆదివారం వ్యాపారస్తులు తెలిపారు. గత ఏడాది సుమారు వంద కోట్లకు పైగా మామిడి కాయలు విక్రయించే వారిని ఈ ఏడాది సగానికి సగం తగ్గిపోయిందని వ్యాపారులు తెలిపారు. కేవలం యాభై కోట్ల వరకే మామిడి విక్రయించారని అన్నారు. ధరల తగ్గుదల ప్రతికూల వాతావరణం చీడపీడలతో మామిడి రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూశారు. మామిడి రైతులు నష్టాలకే పారిపోవలిసి వస్తుందని భయభ్రాంతులకు గురౌతున్నారు.

# మదనపల్లె లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా మార్పూరి వరుణ్

- అందరి సహకారంతో సేవలను మరింత విస్తృతం చేస్తానని స్పష్టం




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా, లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె నూతన అధ్యక్షుడిగా మార్పూరి వరుణ్ ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఆయన చేత ప్రమాణం చేయించారు.అదేవిధంగా కార్యదర్శిగా లయన్ సుబ్రహ్మణ్యం,కోశాధికారిగా లయన్ సురేష్ బాబు,ఫస్ట్ వైస్ ప్రెసిడెంటుగా రవిప్రకాష్ నాయుడు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మార్పూరి వరుణ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు ప్రపంచ వ్యాప్తంగా కొనసాగుతున్నాయని,అందులో మదనపల్లె లయన్స్ క్లబ్ ముందుండడం శుభపరిణామమన్నారు.గతంలో ఎంతోమంది అధ్యక్షులుగా పనిచేసి లయన్స్ క్లబ్ కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు నడిపించారని,అదేస్ఫూర్తితోతాను పనిచేసే లయన్స్ క్లబ్ కీర్తి ప్రతిష్టలను పెంచుతానని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉచితంగా కంటి ఆపరేషన్లు,పశు వైద్య శిబిరాలు నిర్వహించి మూగజీవాలకు సేవలందిస్తామన్నారు.అనంతరం పీఆర్వో గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పలు లయన్స్ క్లబ్స్ ఉన్నాయని,అందులో మదనపల్లి ప్రత్యేకమన్నారు. దాదాపు లక్ష కంటి ఆపరేషన్లు నిర్వహిం చడం జరిగిందని,అందులో 25 వేలు ఉచిత కంటి శస్త్ర చికిత్సలునిర్వహించడంజరిగిందని తెలిపారు. అతిచిన్న వయసులోనే లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మార్పూరి వరుణ్ క్లబ్ సేవా కార్యక్రమాలనుముందుకుతీసుకెళ్లాలని ఆకాంక్షించారు.అనంతరం నూతన ఛైర్మన్ మార్పూరి వరుణ్ కి శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు,పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



# పక్కా ఆధారాలతోనే ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్

– స్పష్టం చేసిన కూటమి నేతలు – ఢిల్లీ లిక్కర్ స్కాం కంటే ఏపీ లిక్కర్ స్కాం పెద్దది – నేరాలు చేయడం వైసిపి నాయకులకే అలవాటేనని వ్యాఖ్యలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పక్కా ఆధారాలతోనే రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారని కూటమి నాయకులు స్పష్టం చేశారు.ఆదివారం తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ కార్యాలయం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి జనసేన పార్టీ రాయలసీమ కో–కన్వీనర్ రాందాస్ చౌదరి,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,మార్కెట్ కమిటీ ఛైర్మన్ జంగాల శివరాం రాయల్,టిడిపి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి యాళగిరి దొరస్వామి నాయుడు,బీజేపీ నాయకులు బండి ఆనంద్,దేవరింటి శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీ లిక్కర్ స్కాం కంటే ఏపీ లిక్కర్ స్కాం పెద్దదన్నారు.గత వైసిపి పాలనలో మద్యం దుకాణాలలో మద్యం కొనుగోలు చేయాలంటే నగదు తప్ప క్యూఆర్ స్కాన్ తీసుకోలేదని,దీని వెనుక పెద్ద కుట్ర కోణం దాగి ఉందన్నారు.మద్యం షాపుల నుండి,డిస్టలరీల వారి నుండి కోట్లాది రూపాయలుతాడేపల్లిప్యాలెస్‌కుచేరాయన్నారు.ఈ కుంభకోణంలో ఏ4గా ఉన్న మిథున్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారన్నారు.అదేవిధంగా ఈ కుంభకోణంలో ఏ1,ఏ2,ఏ3 ఇతర ప్రముఖులను త్వరలోనే పోలీసులు అరెస్టు చేస్తారని తెలిపారు.చాలా మంది ఆ పార్టీ నాయకులు బెయిల్ మీదనే ఉన్నారని ఎద్దేవా చేశారు. కూటమి ఏడాది పాలనలో ఏపీలో అభివృద్ధి పరుగులు పెడుతోంద్‌న్నారు. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం,పోలవరం పరుగులు పెడుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ సమన్వయంతో పనిచేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విజయవంతంగా ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు.దాడులు,దౌర్జన్యాలు కూటమి ప్రభుత్వ నైజం కాదన్నారు.వైసీపీ అధికారంలోకి వస్తే అన్ని దౌర్జన్యాలు, అరాచకాలేనని విమర్శించారు.ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి నిజంగానే తప్పు చేయకుంటే హైకోర్టు, సుప్రీం కోర్టులను ఎందుకు ఆశ్రయించారని ప్రశ్నిం చారు.వై నాట్ 175 అని చెప్పిన వైసీపీ నాయకులు ఒకసారి మేదోమథనం చేసుకోవాలని,మాజీ సీఎం వై.యస్ జగన్మోహన్ రెడ్డి విధానాలతో రాష్ట్ర ప్రజలు ఆ పార్టీని 11 సీట్లకే పరిమితం చేశారన్నారు.ఇకనైనా వైసీపీ నాయకులు తమ విధానాలు మార్చుకొని,రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలన్నారు.లేనియెడల ప్రజలు ఆ పార్టీని పూర్తిగా మరచిపోయే పరిస్థితి వస్తుందన్నారు.ఈ కార్యక్ర మంలో కూటమి నాయకులు నాదెండ్ల అరుణ్ తేజ్,కాశి శ్రీరామ్ వాల్మీకి,పసుపులేటి శ్రీనివాసులు, మహబూబ్ ఖాన్, శ్రీకాంత్,పసుపులేటి వరప్రసాద్, సనావుల్లా,గజ్జల రెడ్డెప్ప,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కక్ష్యసాధింపు చర్యలలో భాగంగానే ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్

– వైసిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ ఆవుల మల్లికార్జున విమర్శలు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** రాజంపేట ఎంపీ, వైసిపి యువనాయకులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని కూటమి ప్రభుత్వం అక్రమ కేసులతో అరెస్టు చేసి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని వైసిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ ఆవుల మల్లికార్జున విమర్శించారు.అక్రమ అరెస్టు నిరసిస్తూ ఆదివారం పెద్దఎత్తున యువతతో కలిసి మదనపల్లెలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట ఎంపీగా మూడు పర్యాయాలు అత్యధిక మెజారిటీతో గెలిపించిన నేతను అక్రమ కేసులతో అరెస్టు చేయడం కూటమి ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు నిదర్శనమని దుయ్యబట్టారు.యువ నాయకుడిని ఓడించేందుకు సాక్షాత్తు మాజీ ముఖ్యమంత్రిని ఎన్నికలు బరిలోకి దించి ఓటమి చెందిన కూటమి పార్టీలు అక్రమ అరెస్టుతో వైసిపి పార్టీని ఏమి చేసుకోలేరని విమర్శించారు.పెద్దిరెడ్డి కుటుంబానికి ప్రజల్లో ఎంతో ఆదరణ ఉందని,ఆ ఆదరణను చూసి ఓర్వలేకనే కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయిస్తోందన్నారు.ఎన్ని కుట్రలు పన్నినా పెద్దిరెడ్డి కుటుంబాన్ని ప్రజాభిమాం నుండి దూరం చేయలేరని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ గిరిజన నాయకులు బాలకృష్ణ, రమేష్, ప్రసాద్, వెంకటేష్, రామకృష్ణ, రాము,హరి తదితరులు పాల్గొన్నారు.





# ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుపై కలికిరిలో నిరసనలు

**కలికిరి మేజర్‌న్యూస్:** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్టుపై కలికిరి వైసీపీ ఆధ్వర్యంలో నిరసనలు వెల్లువెత్తాయి. లిక్కర్ స్కామ్ లో సిట్ అధికారులు ఆదివారం ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చేయడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు జోరందుకున్నాయి. అందులో భాగంగా కలికిరి వైయస్సార్ మండల అధ్యక్షుడు రమేష్ రెడ్డి, ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు కలికిరి క్రాస్ రోడ్ లో నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై కక్ష సాధిస్తున్నదని, అక్రమ అరెస్టులు చేసి నాయకులను పార్టీని నిర్వీర్యం చేయాలనే దురుద్దేశంతో రాష్ట్రంలో పరిపాలన పక్కనపెట్టి ఇలాంటి కార్యక్రమాలు చేయడం సిగ్గుచేటని ఇలాంటి సంఘటనలను ప్రజలు గమనిస్తున్నారని రాబోవు స్థానిక ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రత్న శేఖర్ రెడ్డి, నల్లారి తిమ్మారెడ్డి, మద్దిరాళ్ల మల్లికార్జున, వేంపల్లి ఖాదర్ బాషా, బావాజీ, ఎస్టిడి హరి, వెంకటపతి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలం

– ప్రజల్లోకి కూటమి ప్రభుత్వ మోసాలను తీసుకెళ్లి ఎండగడదాం – జగన్‌ను తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకునేందు కు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలి

– రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు రమేష్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాజీ జడ్పీ చైర్మన్ బాల సుబ్రహ్మణ్యం



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్ రెడ్డి రమేష్ రెడ్డి మాజీ జడ్పీ చైర్మన్ బాల సుబ్రహ్మణ్యం విమర్శించారు . ఆదివారం సంబేపల్లె లో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సంబేపల్లె మండల స్థాయి రీకాలింగ్ చంద్రబాబుమ్యానిఫెస్టోసమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలంటీర్లకు నెలకు రూ.10వేలు ఇస్తామని వ్యవస్థనే రద్దు చేయడం, ఇంటింటి రేషన్ పంపిణీకి మంగళం పాడడం, యువతకు నెలకురూ.3వేలు నిరు ద్యోగభృతి ఇవ్వకుండా ఎగ్గొట్టడం, జాబ్ క్యాలెండర్, ఫీజురీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం, ఆడబిడ్డ నిధి పథకం కింద మహిళలకు నెలకు ఇస్తామన్న రూ.1500 ఇవ్వకపోవడం, బడుగు, బలహీన వర్గాలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని చెప్పి మోసం చేయడం, ఆచరణకు నోచుకోని మహిళలకు ఉచిత బస్సు, అభివృద్ధి పనులు చేపట్టలేదంటూ ఆయన ధ్వజమెత్తారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి “రీకాలింగ్ చంద్రబాబు మేని పెస్టో పేరిట ఒక వినూత్న ప్రచార కార్యక్రమాన్ని ప్రకటించారన్నారు. టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు, సూపర్ సిక్స్ పథకాల అమలు విఫలమైందని ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వ పధ్నాలుగు నెలల పాలనలో ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని, మోసాన్ని వివరించాల న్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ శ్రీకారం చుట్టిన బాబు ష్యూరిటీ– మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని గ్రామ నాయకులు, కార్యకర్తలతో కలిసి మండల నాయకులు ప్రచారం చేయాలన్నారు. గ్రామ గ్రామానికి వెళ్లి అక్కడి స్థానిక నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రచారం చేయాలని,ఆ గ్రామంలో రచ్చబండ ఏర్పాటు చేసి కూటమి పాలన వైఫల్యాలను వివరించాల న్నారు.ఈ కార్యక్రమాన్ని పూర్తి క్రమశిక్షణతో నిర్వహించి సంబేపల్లెమండలాన్ని ఆదర్శంగా నిలపాల న్నారు. ప్రజల్లో చైతన్యం నింపి, టిడిపి మోసాలపై స్పష్టత నిస్తూ,జగన్ పాలనలో అమలైన సంక్షేమ పథకాలను వివరించి గత జగన్ పాలనకు, నేటి కూటమి ప్రభు త్వానికి గల వ్యత్యాసాలను వివరించాలన్నారు. రాబోయే రోజులలో టిడిపి నుంచి వైసీపీలోకి భారీగా వలసలు ఉంటాయ న్నారు కూటమి పాలనలో ఉపాధి పథకంలోనూ ఇసుక మట్టి తరలింపులో భారీ అక్రమాలు జరుగుతు న్నాయి అన్నారు బ్లడ్ బుక్ పేరుతో అక్రమ కేసులు పెడితే భయపడే ప్రసక్తే లేదన్నారు ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ ఈ సందర్భంగా నేతలు ఖండించారు ఎటువంటి ఆధారాలు లేకుండా లిక్కర్ కేసులో ఎంపీ మిత్రులు అరెస్ట్ చేయడం సిగ్గుచేటు అన్నారు . ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంబేపల్లికు వచ్చినప్పుడు మండలానికి పైసా నిధులు మంజూరు చేయలేదని శాశ్వత ప్రాజెక్టుకు ఎటువంటి హామీలు ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవులు విష్ణువర్ధన్ రెడ్డి సర్పంచుల సంఘం





జిల్లా అధ్యక్షుడు చిదంబరెడ్డి మాజీ జెడ్పిటిసి గొల్ల ఉపేంద్ర రెడ్డి మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి గొల్ల రమేష్ రెడ్డి వైసీపీ శ్రీధర్ రెడ్డి ఆవుల వేణుగోపాల్ రెడ్డి వెంకట్రాంరెడ్డిమాజీ ఎంపిపి నాగిరెడ్డి, సర్పంచులు రామచంద్ర మోహన్, అమరనాథ రెడ్డి,నాగరాజు యాదవ్, దండు నాగభూషన్ రెడ్డి, వెంకట రమణ నాయక్, ఎంపీటీసీ భద్రయ్య , మాజీ ఎంపిటిసి శివయ్య, జిల్లా కార్యదర్శి మల్లికార్జున రెడ్డి, వసంతు శ్రీనివాసులు రెడ్డి, వాసుదేవ రెడ్డి, కాగులపల్లి రమణారెడ్డి అన్నారెడ్డి, శివశంకర యాదవ్, అమరనాథ రెడ్డి, శివారెడ్డి, శేఖర్, కొండారెడ్డి, అమరనాథ రెడ్డి, జె సీబీ ప్రతాప్ రెడ్డి,నేషనల్ స్కూల్స్ అశోక్ రెడ్డి , శివరాం నాయుడు, భాస్కర్ రెడ్డి, స్కూల్ విజయ్ కుమార్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, లక్ష్మీకర్ రెడ్డి, ఆనంద కుమార్ రెడ్డి, శంకరయ్య నాయుడు, వంగిమల్లవేణుగోపాల్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్టును ఖండించిన తల్లెం భరత్ కుమార్ రెడ్డి



**ఓబులవారిపల్లి,మేజర్‌న్యూస్ :** కూటమి నాయకుల కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అక్రమ అరెస్టు చేశారని వైసీపీ రాయలసీమ జోనల్ బూత్ కమిటీ జిల్లా అధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి విమర్శించారు. మంగంపేట క్యాంపు కార్యాలయం నందు వైసిపి కార్యకర్తలతో కలిసి ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిట్ విచారణ పేరుతో విజయవాడకు వచ్చిన ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కోలేని కూటమి నాయకులు పెద్దిరెడ్డి కుటుంబం పై ఏదో ఒక విధంగా కక్ష సాధింపు చేయాలన్న ఉద్దేశంతో ఏ మచ్చ కూడా లేని ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చేయడం చారిత్రాత్మక తప్పిదమని ఆయన అన్నారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్‌లో కక్ష సాధింపు చర్యలు బలంగా వీస్తున్నాయని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు రాజకీయాలు మానుకొని ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించి ప్రజా పాలన మెరుగుపరుచుకోవాలని హితవు పలికారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీనాయకులుసింగమాల రామ చంద్రారెడ్డి, గల్లా శ్రీనివాసులు, కోట లక్ష్మీదేవి సునీల్, వెంకటసుబ్బారెడ్డి, రామచంద్రారెడ్డి ,సుబ్బారెడ్డి, చంటి , గిరి, శ్రీకాంత్, సుబ్బయ్య పాల్గొన్నారు.

# ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుపై నిరసన



**కలికిరి మేజర్ న్యూస్:** రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి అరెస్ట్ పై కలికిరి వైసిపి నాయకులు నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఆదివారం స్థానిక మండల కేంద్రంలో రాష్ట్ర మైనార్టీ మాజీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్ బుక్కు రాజ్యాంగం నడుస్తుందని అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి రెడ్ బుక్ రాజ్యాంగానికిమొదటిప్రాధాన్యతనిస్తూ వైయస్ జగన్మోహన్ రెడ్డిని టార్గెట్ చేస్తూ అతనికి అనుచరులుగా ఉన్నటువంటి వారిని ప్రతి ఒక్కరిని కూడా ఆధారాలు లేకుండా కేసులు బనాయించడం అరెస్టులు చేయడం ఇటువంటి కార్యక్రమాలకు మొదట ప్రాధాన్యతనిస్తూ ప్రజాపాలనపై దృష్టి పెట్టకుండా ప్రజలను మభ్యపెడుతూ, అమలు కానీ హామీలను ఇచ్చి, హామీలను అమలు చేయలేక ప్రతిపక్ష పార్టీలో గొంతుకను అధిమివేసే పని తప్ప వేరే పని లేదని ఈ సందర్భంగా తెలిపారు. మండలంలోని వైసీపీ నాయకులు ఎప్పుడు కూడా ఎంపీ మిధున రెడ్డి వైపే ఉంటామని ఎన్ని కేసులు పెట్టినా ఎన్ని ఇబ్బందులు పెట్టినా పెద్దిరెడ్డి కుటుంబం వైపు మేము వెన్నంటే ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతల రమేష్ రెడ్డి, వైయస్సార్సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి విహరి, నాయకులు మధు రెడ్డి,రత్న శేఖర్ రెడ్డి, గుట్టపాలెం సర్పంచ్ రెడ్డివారి వెంకట్ రెడ్డి, సర్పంచ్ గంగయ్య, భాస్కర్ రెడ్డి, బీసీ నాయకులు వాసునూరి వెంకటపతి, శివయోగి శివాజీ, రియాజ్, వేంపల్లి ఫయాజ్, రఘు, రామా మేస్త్రి, శ్యామల్, భాను ప్రకాష్, మలతోటి నరేష్, ఇష్థియాక్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ సరికాదు

### కక్ష్య సాధింపు చర్యలు చేస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవు - పుల్లంపేట వైసిపి నాయకులు



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ సరికాదని, కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఎటువంటి ఆధారాలు లేకపోయినా అరెస్టు చేసి రిమాండ్లకు తరలిస్తూ రెడ్ బుది రాజ్యాంగాన్ని రాష్ట్రంలో నడుపుతున్నారని, ఇలా కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే భవిష్యత్తులో పరిణామాలు కూడా ఇదే విధంగా ఎదుర్కోవాల్సి ఉంటుందని పుల్లంపేట మండలం వైసిపి నాయకులు తెలియజేశారు. ఆదివారం ఎంపీఅరెస్ట్‌కునిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్ బుక్కు రాజ్యాంగానికి అరెస్టు కాబడిన రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్ది రెడ్డి మిథున్ రెడ్డి రాజంపేట నుండి మూడుసార్లు పార్లమెంటు ఎన్నికై ప్యానల్ స్పీకర్ గా పనిచేసిన వ్యక్తిని కోర్టులు రిమాండ్ ఇవ్వకపోయినా తనే సొంతంగా విచారణకు హాజరైన దమ్మున్న వ్యక్తి అని,అలాంటి వ్యక్తిని అక్రమ అరెస్టు చేయడం సమంజసమాఅని వారు ప్రశ్నించారు. వైసిపి పార్టీ చాలా బాధ్యతాయుతంగా మేలుగుతూ ప్రజలతో మమేకమై ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నామని అందుకే వైసిపి నాయకులను టార్గెట్గా చేసుకొని అక్రమ కేసులు పెట్టి నోరు మూయించాలని చూస్తున్నారని వారు తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పుల్లంపేట మండలంలో పుల్లంపేట వైఎస్ఆర్సిపి కన్వీనర్ ముస్తాక్,అలాగే జడ్పిటిసి రామనాథం, విజయ్ కుమార్ రెడ్డి , రైల్వే కోడూరు వైఎస్ఆర్సిపి పంచాయతీరాజ్ వింగ్ ప్రెసిడెంట్ మూరి శివశంకర్ రెడ్డి,బి కే మణి, రిజ్వాన్‌ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన నల్ల గంగమ్మ ఆలయం



**సంబేపల్లి మేజర్‌న్యూస్:** మండల కేంద్రానికి సమీపంలో కొలువై ఉన్న దేవరరాయినల్ల గంగమ్మ తల్లి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది ఉదయం ఆలయ అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు అభిషేకాలుచేశారు. అనంతరంభక్తులువిరివిగాపాల్గొనిఅమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు మండల వాసులే కాకుండా ఇతర మండలాల నుంచిభక్తులుఅధికసంఖ్యలోరావడంతోఆలయపరిసరప్రాంతాలు కిటకిటలాడే ఆలయానికివచ్చినభక్తులకుఈవో కొండారెడ్డి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# దీపక్ రెడ్డి,చమర్తితో సమావేశమైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లి టౌన్,మేజర్‌న్యూస్ :** సంస్థాగత ఎన్నికల సందర్భంగా రెండు రోజులపర్యటనకోసంమదనపల్లి,తంబళ్లపల్లె,పీలేరు,పుంగనూరు నియోజకవర్గల కార్యకర్తల సమావేశంలో పాల్గొనేందుకు విచ్చేసిన జోన్ 4 అధ్యక్షుడు దీపక్ రెడ్డిని ఆదివారం హార్సిలీహిల్స్ టూరిజం గెస్ట్ హౌస్ నందు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సంస్థాగత ఎన్నికలలో పార్టీ కోసం కష్టపడిన వారికిసముచితస్థానంకల్పించాలనిచర్చించిచర్చించినట్లు ఎమ్మెల్యే మీడియాతో తెలిపారు. ఎమ్మెల్యేతోపాటు నిమ్మనపల్లి మాజీ జడ్పిటిసి మునిరత్న,అధ్యక్షుడు కోటారమణ,తంబళ్లపల్లియువనాయకులు కట్టా దొరస్వామి నాయుడు,ఆర్ఎస్ షంషేర్,బెల్లె రెడ్డి ప్రసాద్,నాదెళ్ల శివప్రసాద్,రఘుపతి నాయుడు,ఆర్ఆర్ వీధి, బాబా పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# అభివృద్ధి శూన్యం - అరెస్టులు రౌడీయిజాలు టీడీపీకే సాధ్యం

### ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి



**రాజంపేట,మేజర్ న్యూస్ :** రాజంపేట వైఎస్ఆర్సిపి పార్టీ ఆఫీస్‌లో ఆదివారం రాజంపేట పార్లమెంట్ సభ్యులు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు మరియు రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి తెలిపారు. పాలనలో నాణ్యత లేదు.... ప్రజల్లో ఆనందం లేదు పాలన పక్కనపెట్టి హింస రాజకీయాలకు తెరలేపుతున్న టిడిపి ప్రభుత్వం అని ఆయన ధ్వజమెత్తారు. సూపర్ సిక్సులు కంటికి కనిపించవు హత్యలు ఆడపిల్లలా మానభంగాలు, రోడ్డు ప్రమాదాలు ఎక్కువయ్యి ప్రజలు మరణిస్తున్న ప్రభుత్వం పట్టించు కోకుండా రెడ్ బుక్కు రాజకీయాలు చేస్తున్నట్లు ఆయన మండిపడ్డారు. సంపూర్ణ మద్యపానంతోను, గంజాయి, డ్రగ్స్ వంటి వాటి వలన యువత పూర్తిగా చెడుదారిలోకి పోయింది అని అన్నారు. కరువు కాటకాలతో రైతాంగం విలవిలలాడిపోతుంది, భరోసా లేని రైతంగం ఆత్మహత్యలకు దారితీస్తుంది అని దుయ్య బట్టారు. ఉపాధి పనికి దిక్కు లేదు నిరాశతో ఉపాధి కూలీలు, వలసలే మేలుంటున్న ఉపాధి కూలీలు, రేషన్ షాపుకు వెళ్లలేక దిగాలు చెందుతున్న ప్రజలు పేద ప్రజలు,ప్రజలుపై పడుతున్న భారం, ఆరోగ్యశ్రీని అవినీతి ఆరోగ్య శ్రీ గా మార్చిన డాక్టర్లు పేద ప్రజల వైద్యం కోసం ఆరోగ్యశ్రీని ఆశ్రయించి వెళితే ఆరోగ్య శ్రీ ని పక్కన పెట్టి అత్యధిక మొతాదులో డబ్బులు గుంజుకుంటున్నారు అని ఆయన అన్నారు. పాలనలో లోపాలు ఎత్తి చూపిస్తే అరెస్టులు,రౌడీయిజాలుచేస్తున్నారు అని ఆయన ప్రభుత్వం మండిపడ్డారు. ఇసుక విచ్చలవిడిగా దందాలు టిడిపి నాయకులకే పరిమితమైన మైనింగ్ శాఖ,భవిష్యత్తులో రాజకీయ రగడ అనేది మానవ మనుగుడుకే మప్పుగా మారుతుందని టిడిపి ద్వారా స్పష్టంగా తెలుస్తుంది అనిఆయనఅన్నారు. టిడిపి నిరంకుశ పాలనకు ప్రజలు చమర గీతం పడే రోజులు దగ్గరపడ్డాయి అని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మున్సిపల్ చైర్మన్ శ్రీ పోలా శ్రీనివాసులరెడ్డి,మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీ చొప్ప ఎల్లారెడ్డి, అన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధి విశ్వనాథ్ రెడ్డి,రాజంపేట నియోజవర్గ మహిళా అధ్యక్షులు మిరియాల సురేఖ, అన్నమయ్య జిల్లా పెన్షన్స్ వింగ్ అధ్యక్షులు పలుకూరి దయా నంద్,మైనార్టీ నాయకులు ఖాజ మొహిద్దిన్, రాజంపేట జడ్పిటిసి దాసరి పెంచలయ్య, రాష్ట్ర స్టూడెంట్స్ వింగ్ జుబేర్,శివకుమార్

# హక్కులను అడిగితే ఉగ్రవాదులు అంటారా...దేశ సంపదను కొల్లగొట్టే ఆర్థిక నేరగాల్లే అసలైన ఉగ్రవాదులు




**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** తమ హక్కులను కాపాడుకోవాలని పోరాటాల నిర్వహిస్తున్న వారిని ఉగ్రవాదులు అంటున్నారని కానీ దేశ సంపదను కొల్లగొట్టే ఆర్థిక నేరగాలే అసలు సిసలైన ఉగ్రవాదులని ఆదివారం ఉదయం రైల్వే కోడూరు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 19వ నియోజకవర్గ మహాసభల బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. బహిరంగ సభను ఉద్దేశించి గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులను కాపాడుకోవాలని పోరాటాలు చేస్తున్న వారిపై ఉగ్రవాదులనే ముద్ర వేయడం చాలా దారుణమని కానీ దేశంలో ఉన్నటువంటి సంపదను కారు చౌకగా ఇద్దరు గుజరాతీలు అమ్ముతూ ఉంటే ఇద్దరు గుజరాతీలు కొంటున్నారని దేశ సంపాదనంతను కొల్లగొట్టుకుంటూ పోతున్న వారే అసలైన ఉగ్రవాదులని వారు అన్నారు. దేశాన్ని పరిపాలిస్తున్న పాలకులు దేశ సంపదను దేశ అభివృద్ధిని ఎలా అభివృద్ధి చేయాలో టార్గెట్ గా పెట్టుకొని పని ఏ పాలకులైన పనిచేస్తారని కానీ నేటి పాలకులు దేశీయులుగా ఉన్నటువంటి పలానా తేదీ కల్లా చంపేస్తామని దేశ ప్రధాని నరేంద్ర మోడీ హెూంమంత్రి అమిత్ షా చెప్పడం చూస్తే వీరు ఇరువురు నరరూప రాక్షసులుగా తయారయ్యారని వారి విమర్శించారు.శత్రుదేశం అయినటువంటి పాకిస్తాన్తో అమెరికా వారు చెప్పిన వెంటనే చర్చలు జరుపుతారు తప్పితే ఈ దేశంలో ఉన్నటువంటి తమ హక్కుల కోసం పోరాడుతున్నటువంటి మావోయిస్టులను రూపుమాపుతామని చెప్పడం అత్యంత దారుణమని వారితో శాంతి చర్చలు జరిపి సమస్యల పరిష్కరించి ఆపరేషన్ కగార్ ను ఆపేయాలనిడిమాండ్ చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఎక్కడ కూడా పరిశ్రమలు తేలేదని నిరుద్యోగులను నిరుద్యోగులుగా మిగిల్చారని దేశంలో రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మాట నీటి మీద మాటగా మారిపోయిందని ఈ దేశంలో దళిత గిరిజన మహిళల పైన నిత్యం దాడులు జరుగుతున్న చెవుటోడు ముందర శంఖం ఊదినట్లు నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్నాడనిదేశంలోసమైక్యతపోయి ఒకరినొకరు చంపుకునే స్థాయికి నరేంద్ర మోడీ తీసుకొచ్చారని నిత్యం మతాల మధ్య చిచ్చు పెడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారని వారు అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు దాటిన ఇంతవరకు అభివృద్ధి అనేది లేదని సూపర్ సిక్స్ ఫార్ములా అమలు కాలేదని కూటమి ప్రభుత్వం కూడా దొంగలకు కాపలా కాస్తున్నారని వారు విమర్శించారు. అలాగే 35 సంవ త్సరాల క్రితం శంకుస్థాపన చేయబడిన గాలేరు నగరి ప్రాజెక్టు రెండో దశ పనులు పూర్తి చేయకుండా కాలయాపన చేస్తూ నేడు 82 వేల కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తానని చూస్తే ఉట్టికి ఎగరనమ్మ స్వర్గానికి నిచ్చెనలు వేసినట్టు ఉన్నదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా గాలేరు నగరి రెండో దశ పనులు ప్రారంభించి సత్వరమే పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగానికి నీరు అందించాలని డిమాండ్ చేశారు గత పాలనకు ప్రస్తుత కూటమి పాలనకు ఏమాత్రం తేడా లేదని నేడు మరింత నేరగాలను వారి పార్టీలో చేర్చుకొని అవినీతిమంతులందరినీ వదిలేసారని వారు మరింత ఈ రాష్ట్రంలో విచ్చలవిడిగా భూ దందాలు సహజ వనరుల దోపిడీ చేసుకుంటున్నారని మంగంపేట బైరటీస్ గనులను బల్క్ టెండర్లు పేరుతో ఖనిజాన్ని మొత్తాన్ని దోచిపెడుతున్నారని దాని వెంటనే నిలుపుదల చేసి రాష్ట్ర సంపదను కాపాడాలని వారు నిత్యం ప్రజల సమస్యల పైన పోరాడుతున్నటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ మహాసభలు ర్యాలీ ఎర్రజెండాలతో ప్రజా సమస్యలపై నినాదాలతో ప్రభుత్వ ఆసుపత్రి నుండి ప్రారంభమై టోల్గేట్ మీదుగా హెచ్ఎంఐ స్కూల్ వరకు జరిగింది అనంతరం అక్కడ బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు, సహాయ కార్యదర్శి పి మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు టి రాధాకృష్ణ, ఎం శివరామ కృష్ణదేవరా, సిపిఐ నియోజకవర్గ సీనియర్ నాయకులు మలిశెట్టి రాహుల్ ,మలిశెట్టి వెంకటయ్య, సిపిఐ నియో జకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య ,సహాయ కార్యదర్శులు పండుగోలమని, టి కృష్ణ చైతన్య, కార్యవర్గ సభ్యులుఎం గంగాధర్ ,పోకూరు మురళి ,దార్ల రాజశేఖర్ ,సరోజనమ్మ ,ఆదినారాయణ, ఓబులవారిపల్లె మండల కార్యదర్శి నాగమ్మ ,పుల్లంపేట మండల కార్యదర్శి సెల్వకుమార్, నాయకులు మోడీ శివయ్య, తేజ్ కుమార్ ,నరసయ్య,శివ,నాగరాజు,శ్రీను,మణికంత ,లక్ష్మీనారాయణ,రాజశేఖర్‌తోపాటుపెద్ద సంఖ్యలో నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి ప్రజానీకం పాల్గొన్నారు.

# నగర పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**– యూనియన్ నాయకులు డి.వెంకట్రామయ్య,సురేంద్రబాబు డిమాండ్**


**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్,సిఐటియు ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట నగర పంచాయతీలో గత 4 రోజుల నుంచి విధులు బహిష్కరించి సమ్మె నిర్వహిస్తు న్నారు. మునిసిపల్ కార్యాలయం వద్ద వినూత పద్ధతిలో కళ్ళకు గంతలు కట్టి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు డి.వెంకట్రామయ్య, సురేంద్ర బాబులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. వీడిఎ,కరువు భత్యం ఇవ్వాలన్నారు.దుమ్ము, ధూళి, దుర్గంధం భరిస్తూ పట్టణ పరిశుభ్రతకు పాటుపడుతున్న మున్సిపల్ కార్మికుల పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తయినప్పటికీ మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని అన్నారు.తల్లికి వందనం వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు కూడా అమలు చేయకపోవడం అన్యాయమన్నారు.ఆఖరికి రేషన్ కార్డులు కూడా తొలగిస్తున్నారన్నారు.షరతులు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారిశుధ్య కార్మికులందరికీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.గత 17రోజుల సమ్మెకాలపు ఒప్పందాలు అయిన రిటైర్మెంట్ బెనిఫిట్స్, హామీలకు జీవోలు జారీచెయ్యాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,చట్టబద్ధమైన సెలవులు అమలు చెయ్యాలని కోరారు.చనిపోయిన, రిటైర్మెంట్ అయిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.పారిశుధ్య కార్మికులకు ఇవ్వవలసిన రక్షణ పరికరాలను,పని పరికరాలను ఇవ్వాలని కోరారు.గత 5 సంవత్సరాలుగా స్థానికంగా ఇంజనీరింగ్ కార్మికులకు ఇవ్వాల్సిన,సబ్బులు, నూనెలు, చెప్పులు,షూస్,యూనిఫారం,రైన్ కోటు, లాంటి రక్షణ పరికరాలు కూడా ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అట్టడుగు వర్గాలుగా ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు కావడి రవీంద్ర పాల్గొని వారి పూర్తి మద్దతుతెలియజేశారు.ఈకార్యక్రమంలో నగర పంచాయతీ అధ్యక్షులు ఆవుల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి వి.శివకుమార్‌కోశాధికారి జి.వెంకటేష్ నగర పంచాయతీ కార్మికులుగోపాలు,వెంకటరమణ ,భారతమ్మ, గంగులమ్మ, రామలక్ష్మి,లఘుమక్క తదితరులు పాల్గొన్నారు.

## వేలాదిగా తరలివచ్చి విందు కార్యక్రమాన్ని జయప్రదం చేసిన నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి

**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** చిన్నమండెం మండలం పడమటికొన గ్రామం, బోరెడ్డిగారిపల్లెలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శ్రీ శ్రీ విరుపాక్షమ్మబి బోనాల పండుగ సందర్భంగా వారు ఇచ్చిన విందుకు జిల్లా నలమూలల నుండి వచ్చిన కార్యకర్తలు నాయకులు మరియు అధికారులు కలెక్టర్ చామకూరు శ్రీధర్ జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పుంగనూరు టిడిపి ఇన్చార్జి చల్లా బాబు తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చిన్నబాబు మరియు టిడిపి నాయకులు జై చంద్ర నాయుడు టిడిపి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు



## బీజేపీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎల్లంపల్లి ప్రశాంత్



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణానికి చెందిన ఎల్లంపల్లి ప్రశాంత్ మరోసారి నియమితుల య్యారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ బిజెపికి తాను చేసిన సేవలను గుర్తించి మరోసారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం ఆనందంగా ఉంద న్నారు.తన ఎంపికకు సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్,జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్,మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్,జిల్లా ఇంఛార్జ్ చంద్ర మౌళి,రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ తదితరులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాన న్నారు.అలాగే నరేంద్ర మోడీ సంకల్ప భారత్ దిశగా పార్టీ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తానని స్పష్టం చేశారు.జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని స్పష్టం చేశారు.పార్టీ నాయకులు ఇప్పటి వరకు తనకు అందించిన సహాయ, సహకారాలు భవిష్యత్తులో కూడా అందించాలని కోరారు.

## రైల్వే కోడూరులో భారీ నష్టాన్ని చవి చూసిన మామిడి రైతులు, వీరికి దిక్కెవరు?



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మార్కెట్ యార్డులో ప్రతి ఏటా కోట్లలో మామిడి కాయల వ్యాపారం జరుగుతుందని ఆదివారం వ్యాపారస్తులు తెలిపారు. గత ఏడాది సుమారు వంద కోట్లకు పైగా మామిడి కాయలు విక్రయించే వారిని ఈ ఏడాది సగానికి సగం తగ్గిపోయిందని వ్యాపారులు తెలిపారు. కేవలం యాభై కోట్ల వరకే మామిడి విక్రయించారని అన్నారు. ధరల తగ్గుదల ప్రతికూల వాతావరణం చీడపీడలతో మామిడి రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూశారు. మామిడి రైతులు నష్టాలకే పారిపోవలిసి వస్తుందని భయభ్రాంతులకు గురౌతున్నారు.

## జోన్-4 ఇంఛార్జి దీపక్ రెడ్డిని కలిసిన డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దీపక్ రెడ్డిని ఆదివారం హార్సిలీ హిల్స్ నందు మాజీ టిఎస్ఎన్.వి రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు టీడీపీ సీనియర్ నాయకులు కట్టా దొర స్వామి నాయుడుతో కలసి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దీపక్ రెడ్డికి పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. మదనపల్లి పట్టణం 26వ వార్డులో పార్టీ స్థానిక నాయకులు అభీష్టం మేరకు పారదర్శకంగా వార్డు కమిటీని ఏర్పాటు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. పార్టీకి విధేయుడుగా, అధిష్టానం,స్థానిక శాసన సభ్యులు షాజహాన్ బాషా ఆదేశాలు మేరకు వార్డులో స్థానిక కూటమి నాయకులు,పార్టీ కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలతో మమేకమై కార్యక్రమాలను బాధ్యతగా నిర్వహించడంతోపాటు ప్రతిపక్ష పార్టీ ఆరోపణలను తిప్పికొడతామని తెలిపారు..

## ఎంపీ నిధులతో తాగునీటి బోరు రాజంపేట



**కేవి పల్లి మేజర్ న్యూస్ :** పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి ఎంపీ నిధులతో కె.వి పల్లి పంచాయతీలో నక్కల దీన్నే వడ్డేపల్లిలో ఆదివారం తాగునీటి బోరు వేశారు.ప్రస్తుతం తాగునీటికి ఇబ్బందులు పడుతున్న తరుణంలో పంచాయతీలోని వైఎస్ఆర్ పార్టీ నాయకులు మల్లు శ్రీనివాసరెడ్డి ఎంపీని బోరు పైప్లైన్ కు నిధులు ఇవ్వాలని కోరారు. అందుకు స్పందించినఎంపీమిథున్‌రెడ్డిబోరుకుఒకలక్ష 80 వేలు రూపాయలు,మోటరు పైపులైనుకుగానునాలుగు లక్షల 90 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగిందిఆదివారంకేవైపల్లిసర్పంచ్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో బోరు వేయడంతో నీరు సమృద్ధిగా పడటంతో గ్రామ ప్రజలు సంతోషం వెలుగుచ్చారు